ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Reg. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం *



ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

సంపుటి : 10 సంచిక 218 * సికిందరాబాద్ 13—5—1970 బుధవారం * 6 పేజీలు : 12 పైసలు

కొన్ని గ్రామపంచాయతీలకు ఎన్నికలు తాత్కాలికంగా నిలుపుదల

రిట్ దరఖాస్తులను స్వీకరిస్తూ హైకోర్టు ఉత్తర్వు

వోటర్ల జాబితాలు సక్రమంగా లేవని దరఖాస్తుదారుల ఫిర్యాదు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 12

రాష్ట్రంలోని కొన్ని గ్రామ పంచాయతీలకు ఎన్నికలను తాత్కాలికంగా నిలిపివేస్తూ హైకోర్టు నేడు ఉత్తర్వులు ఇచ్చింది

పంచాయతీ ఎన్నికల వోటర్ల జాబితాలు సరిగా లేవని పలువురు సూ కొందరు దాఖలుచేసిన రిట్ పిటిషనను పరిశీలనకు స్వీకరించిన సందర్భంలో హైకోర్టు పైవిధంగా "స్టే" ఉత్తర్వును జారీచేసింది

న్యాయమూర్తులు ఓ. చిన్నపరెడ్డి, వి. పాపారావు గార్లతో కూడిన లంచి రిట్ దరఖాస్తులను విచారణకు స్వీకరించింది.

నిరువ పేర్కొన్న గ్రామాల పంచాయతీలకు హైకోర్టు ఈ తీర్పుల కారణంగా ఎన్నికలను నిలిపివేస్తున్నారు.

హైదరాబాద్ జిల్లాలోని ఆలాల్ పులిమామిడి గ్రామాలు, కరీంనగర్ జిల్లాలోని ఆముదాలపల్లి సిరిసిల్ల గ్రామాలు గుంటూరు జిల్లా లోని ఆడేపోపుల బంగారుపాలెం జిల్లాలోని విజిలపల్లి, పెద్దమిట గ్రామాలు, కృష్ణా జిల్లాలోని పోలిండ్, ఇందుపల్లి గ్రామాలు, అనంతపురం జిల్లాలోని బుక్కపట్టణం, ఇనలూరు తోడిరాళ్ళపల్లి, కడప జిల్లాలోని పెద్దపసుపుల గ్రామాలు

వోటర్ల జాబితా సరిగా తయారు చేయలేదనీ, చట్టానికి అనుగుణంగా లేదనీ పిటిషనర్లు పేర్కొన్నారు.

ఇప్పటికే సర్పంచులుగా ఉన్నవారి పేరు కూడా వోటర్ల జాబితాలో లేవని కొందరు దరఖాస్తుదారులు కోర్టుకు విన్నవించారు. కొన్ని సందర్భాలలో బ్రతికున్నవారి పేరు పైతం వారు చేరనే కారణంతో తీసివేసారనీ, మరి కొన్ని సందర్భాలలో ఒకవార్డు వోటర్లను మరో వార్డు వోటరుగా చూపించారని ఫిర్యాదు చేసారు.

ఇదివరకే ప్రభుత్వం ప్రకటించిన కార్యక్రమం ప్రకారం జూన్ 7వ తేదీనుండి గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరపవలసి ఉంది.

పార్టీల మార్పిడి నిరోధానికి త్వరలో చట్టం

న్యూఢిల్లీ మే 12 (పి.టి.ఐ)

అందరి అభిప్రాయాలను సేకరించిన తర్వాత రాజకీయ పార్టీల మార్పిడిని నిరోధించడానికి ప్రభుత్వం త్వరలోనే ఒక బిల్లును రూపొందించి లోక్‌సభలో ప్రవేశపెడుతుందని హోంమంత్రి శ్రీ చవాన్ నేడు ప్రకటించారు.

హోంశాఖ వ్యవహారాల పార్లమెంటరీ సలహా సంఘంలో ప్రసంగిస్తూ శ్రీ చవాన్ పార్టీల మార్పిడిమీద కమిటీ సమర్పించిన నివేదికపై వచ్చే పార్లమెంటు సమావేశాలలో చర్చిస్తామని తన ప్రకటించారు.

మంత్రివర్గసమావేశం నుండికూడా వాకౌట్

పాట్నా, మే 12 (యుఎన్ ఐ)

బిహార్ మంత్రివర్గ సమావేశం నుండి ఇద్దరు మంత్రులు నేడు వాకౌట్ చేసారు.

తమ "కోర్కెల పట్ల ముఖ్యమంత్రి ఉదాసీన వైఖరి" ప్రదర్శిస్తున్నందుకు నిరసనగా అటవీశాఖ మంత్రి శ్రీ బాగుంద్ సహరాయ్ (జార్ఖండ్ పార్టీ), పోర్టుపోలియో లేని మంత్రి శ్రీ నేల్ హెమ్‌బ్రమ్ (హుల్ జార్ఖండ్ పార్టీలు వాకౌట్ చేసారు.

అటవీశాఖ నిర్వహణకు చోటా నాగపూర్ ప్రాంతంలో కొన్ని సానిక సమస్యల గురించిన తమ కోర్కెలను ముఖ్యమంత్రి పరిష్కరించలేదని శ్రీ సహరాయ్ పిర్యాదు.

తనకు అసలు ఏ పోర్టు పోలియో ఇవ్వకపోవడం శ్రీ హెమ్ బ్రమ ఫిర్యాదు.

ట్రివేండ్రంలో పెక్కు ఇళ్ళ సోదా

(ట్రివేండ్రం, మే 12 పి.టి.ఐ)

నక్సలైట్ సాహిత్యంకోసం ట్రివేండ్రంలో పోలీసులు గత రాత్రి అనేక ఇళ్ళను సోదాచేసారు.

కొన్ని ఇళ్ళలో కొంతిసాహిత్యాన్ని స్వాధీన పరచుకున్నట్లు పోలీసులు చెప్పారు.

ఖైరతాబాద్ ఉపఎన్నిక కార్యక్రమం

న్యూఢిల్లీ, మే 12 యు.ఎన్.ఐ.)

రాష్ట్ర విధాన సభకు ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి జరుగవలసిన ఉపఎన్నికకు ఎన్నికల కమిషన్ కార్యక్రమాన్ని ప్రకటించింది.

నామినేషన్ దాఖలు చేయడానికి ఆఖరు తేది మే 20 మే 21వ తేదీ నామినేషన్ల పరిశీలన పూర్తవుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు మే 23.

జూన్ 14వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

పిల్లలు కరువైన జపాన్ దేశం

న్యూఢిల్లీ, మే 12 (ఎ.పి)

జపాన్‌లో శిశు జననాలు మితిమీరినందున జపాన్‌లో పిల్లల సంఖ్య విపరీతంగా తగ్గిపోయి కొన్ని శతాబ్దాల తర్వాత పనిలోకి మనుషులు దొరకని పరిస్థితి ఏర్పడింది

కుటుంబ నియంత్రణ సాధనముగా గర్భస్రావాన్ని చట్టపరమైనదిగా జపాన్ 15 ఏళ్ళక్రితం కానూనం చేసింది పలితంగా జపాన్ ఇంకా కొన్నాళ్ళలో "ముసలివాళ్ళ దేశం" కాబోతున్నది.

టోకియో యూనివర్సిటీ ప్రొఫెసర్ యుకిచిమ వతినాబే జరిపిన ఒక సర్వేవల్ల జపాన్ పెరుగుదల రేటు ప్రపంచంలోకెల్లా జపానులో తక్కువ అని వెల్లడైంది ముప్పాల రేటుకూడా జపానులో చాలా తక్కువ.

ఫైనాన్స్ బిలుపై రాజ్యసభ పరిశీలన పూర్తి

న్యూఢిల్లీ మే 12 యు.ఎన్ ఐ.)

1970-71 సంవత్సరపు ఫైనాన్స్ బిల్లుపై రాజ్యసభ పరిశీలన నేడు పూర్తి కావడంతో, బిల్లుకు వ్యాపారాలు ఆమోదం లభించింది కేంద్ర బడ్జెట్‌లోని పన్నుల ప్రతిపాదనలను అమలు పరిచడానికి అధికారాలను పంపిణీ చేయడం ఈ బిలు లక్ష్యం.

మిఠాయిలు విస్కీ తేయాకు కాఫీ గ్లూకోస్, కిరసనాయిల్ సంబంధిత వస్తువులపై ఎక్సైజ్ సుంకాలు ఉపసంహరించాలని అదాయం పన్ను పరిధిలోనుండి మినహాయింపునకు, ప్రతిపాదించిన పరిమితిని 7 500 రూపాయలకు పెంచాలని జనసంఘం ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యులు అంతకుముందు ప్రతిపాదించిన సవరణలను రాజ్యసభ త్రోసిపుచ్చింది. ఎక్సైజుసుంకం ఉపసంహరణను సంబంధించిన సవరణపై ప్రతిష్టంభన పట్టుదలపలితంగా జరిగిన వోటింగ్‌లో సవరణకు అనుకూలంగా 4వోట్లు, వ్యతిరేకంగా 69 వోటు వచ్చాయి.

సాంకేతిక విశ్వవిద్యాలయానికై రాష్ట్రప్రభుత్వానికి ప్రతిపాదన

పాలిటెక్నిక్ సంస్థల ప్రధానాధ్యాపకుల సదస్సు సమావేశం సమాప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మే 12

రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధనకు విడిగా ఒక విద్యాలయాన్ని ఏర్పరచాలని పాలిటెక్నిక్‌ల ప్రిన్సిపాల్స్ సమావేశం నేడు సిఫారసు చేసింది

రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్‌ల ప్రిన్సిపాల్స్ పరిశీలన ప్రతినిధులు పాల్గొన్న రెండు రోజుల సదస్సు సమావేశం నేడు ముగిసింది సైఫాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర స్థాయిలో జరిగిన దానిలో రెండవది.

సాంకేతిక విద్యను సమర్థవంతంగా అభివృద్ధి పరచడానికి ఈ సదస్సులో ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడానికి పరిశ్రమల పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి పూర్తి చేయడానికి సాంకేతిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేయాలని ఈ సమావేశం కోరింది సాంకేతిక విశ్వవిద్యాలయానికి రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ అజమాయిషీలో ఉన్న డిప్లొమా డిగ్రీ స్థాయిలను [illegible] సిఫారసు చేసింది.

పాలిటెక్నిక్‌ల ప్రిన్సిపాల్స్ సమావేశానంతరం సాంకేతిక విద్యా శాఖ డైరెక్టర్ శ్రీ టి. ఆర్ దాస్ ప్రతిభా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇట్టి విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి ఆలోచిస్తున్నదని తెలిపారు

పాలిటెక్నిక్ సంస్థలలో డిప్లొమా కోర్సులకాలపరిమితి ఇప్పటివలెమూడేళ్ళు కాకుండా సంవత్సరాలుగా ఉండాలని సమావేశం సూచించినది. మామూలు డిప్లొమాకోర్సులలో ప్రవేశానికి ఎస్ ఎస్. సి. లేదా దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణతను కనీస అర్హతగా నిర్ణయించాలని సూచించారు

సెకండరీ విద్యాభ్యాసం పూర్తి కావడానికి పదిసంవత్సరాల పరిమితిని నిర్ణయించడమే కాక, విద్యార్థులకు, కొంతవరకు వృత్తి శిక్షణ ఇవ్వవలసిన ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని పై విధంగా సిఫారసు చేసారు. డిప్లొమా కోర్సులకాల పరిమితిని కాలం గేర్కుగా నిర్ణయించాలన్న సిఫారసు మరొకటి కారణాలు లేకపోలేదు. కోర్సును పిలయినంతవిస్తృత ప్రాతిపదికను స్వీకరించడం డిప్లొమాధారులకు ఒక ఏడాది నిర్బంధ శిక్షణ ఇవ్వడానికి రెండు పరచడం ఆ అంశాలు

ప్రతిపాలిటెక్నిక్ నుండి ఉత్తీర్ణులైన విద్యార్థులలో మార్కులు 50 మందికి పాఠశాలలు సంస్థలలో ఒక ఏడాదిపాటు ప్రాక్టికల్ ట్రెయినింగ్ పొందడానికి అవకాశం కల్పించాలని సూచించారు అటువంటి కనీసం 75 రూపాయల స్టయిఫండ్ చెల్లించాలనికూడా సూచించారు.

ప్రస్తుతపు మూడేళ్ళ డిప్లొమా కోర్సులలో రెండవ సంవత్సరాంతంలో జరిగే పరీక్షను లోగా నిర్వహించాలని సమావేశం సిఫారసుచేసినది

ఎస్.ఎస్.సి. లేదా దానికి సమానమైన పరీక్షలో కాంపోజిట్ మేథమేటిక్స్, సైన్స్ సమానమైన సబజెక్టులలో అభ్యర్థికి లభించిన మార్కుల ప్రాతిపదికగా డిప్లొమాకోర్సులలో ప్రవేశం కల్పించాలని సమావేశం సూచించినది

మెకానికల్ ఇంజనీరింగ్ శాఖలో డిప్లమాస్థాయికి తగిన పాఠ్య ప్రణాళిక రూపొందించేందుకు వాషింగ్టన్‌లోని నేషనల్ సైన్స్ ఫౌండేషన్‌కు చెందిన డాక్టర్ అన్వర్ సహాయంతో పాఠ్య ప్రణాళిక అభివృద్ధి విభాగాన్ని నెలకొల్పాలని ఈ సమావేశంలో సిఫారసు చేసారు.

ఈ అపెరెంస్ నిపుణుడు జూన్ 15వ హైదరాబాదు విచ్చేసి

దక్షిణ రైల్వేలో పైర్మన్ల సమ్మె విరమణ

మద్రాసు మే 12 పిటిఐ

దక్షిణ రైల్వేలో పైర్మన్ తమ మూడు రోజుల సమ్మెను జరుపుతున్న సమ్మెను కేవలం నుండి విరమించడానికి దక్షిణ రైల్వేలో కోర్నింగ్ సూపర్ కార్యనిర్వాహణ సంఘం నిర్ణయించినదని తెలిసినదు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె టి కోటలరామ్ నేడిక్కడ వెల్లడించారు

పైర్మన్ల సమ్మెను దక్షిణ రైల్వే జనరల్ మేనేజరును కలుసుకున్నామనీ, ఉద్యోగులతో కార్మికులతో చర్చలు తీసుకుంటామని జనరల్ మేనేజర్ హామీ ఇచ్చారని శ్రీ కోటలరామ్ తమ ప్రకటనలో చెప్పారు.

తిరుమల ఎక్స్‌ప్రెస్ తాత్కాలికంగా రద్దు

హైదరాబాద్, మే 11 (పిటిఐ)

విజయవాడ-తిరుపతి మధ్య నడిచే ఇటీవల ప్రారంభించిన తిరుమల ఎక్స్‌ప్రెస్‌ను తాత్కాలికంగా రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రతినిధి ఒకరు తెలియజేసారు.

దక్షిణ రైల్వేలో ఇంజన్ సిబ్బంది పిర్ మన్‌లు డ్యూటీకి రైర్ హాజరుకానటంవల్ల ఈ నిర్ణయం గైకొన్నట్లు ఆయన తెలిపారు.

మత కలహాలు తలెత్తకుండా కఠిన చర్యలు

రాజ్యసభలో హోమ్‌మంత్రి చవాన్ సూచన

న్యూఢిల్లీ, మే 12 పి టి ఐ)

దేశంలో రాజ్యాన్ని పూరితి సంకుచిత ధోరణులు ప్రమాదకరి సాయికి పెరిగిపోతున్నాయని, వాటిని నిరోధించడానికి ప్రభుత్వం దృఢమైన చర్యలను గురించి ఆలోచించవలసిన అవసరం ఏర్పడిందని హోంమంత్రి శ్రీ చవాన్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ఇటీవల బీవండీలో జరిగిన అలర్లు సాంఘిక రాజకీయంగా లలో దౌర్బల్య పూరిత మతతిత్వంవలనే జరిగాయని దీంలో తమకేలాంటి సందేహమూ లేదని శ్రీ చవాన్ స్పష్టం చేశారు.

"రాజ్యాన్ని పూరితి హిందూ మతతిత్వం" వ్యాపిలో ఉన్నమాటనిజమేనని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పరేశ్ రాయితో అంగీకరిస్తూ శ్రీ చవాన్, తదితర మతతిత్వాలేవీ అక్కడ లేవని భావించడానికి అవకాశం లేదని అన్నారు.

బీవండీ జాలగామ్, మహాడ్ లలో జరిగిన మతఘర్షణల గురించి నిన్న రాజ్యసభలో చేసిన ప్రకటనపై వివరణలను కోరుతూ సభ్యులు అడిగిన అనేక ప్రశ్నలకు శ్రీ చవాన్ సమాధానం చెప్పారు

దాదాపు 90 నిమిషాలసేపు ప్రశ్నోత్తరాలు జరిగిన మీదట ఈ సమస్యపై మరొక రోజు చర్చ జరపడానికి సభ అంగీకరించింది

జనసంఘం సభ్యుడు శ్రీ భాయి మహావీర్ కు సమాధానం చెప్తూ, బీవండి జాల్ గామ్‌లలో అకస్మాత్తుగా సమస్యలకు గురైనవారు ముస్లిములే నడం వాస్తవమని స్పష్టం చేశారు. కాలిపోయిన ఇళ్ళన్నీ ముస్లిములకు చెందినవే నిరాశ్రయులుగా హత్యలకు గురైనవారూ ముస్లిములేనని ఆయన అన్నారు.

రాజస్థాన్ మంత్రికి బందిపోట్లతో పొత్తు ఉన్నట్లు ఆరోపణ

దర్యాప్తునకు ముఖ్యమంత్రి సుఖాడియా తిరస్కృతి

జైపూర్, మే 12 (పిటిఐ)

రాజస్థాన్ డిప్యూటీ మంత్రి శ్రీ శివచరణ్ సింగ్ కు "బందిపోట్లతో సంబంధం ఉన్నదనే" ఆరోపణపై దర్యాప్తు జరపించాలని ప్రతిపక్షం చేసిన విజ్ఞప్తిని ముఖ్యమంత్రి శ్రీ మోహన్ లాల్ సుఖాడియా తిరస్కరించారు

కోటాదారు సీనియర్ కాంగ్రెసువాయులు రాష్ట్రంలోని రెండు పోలీసుమధ్య ద్వేషాన్ని రేకెత్తగొడుతున్నారని రాజస్థాన్ అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగన్నాథ్‌రామ్ మిర్దా ఇటీవల చేసిన ప్రకటనపై చర్చ జరగాలని అసెంబ్లీలో ప్రతిపక్షాలు ప్రవేశ పెట్టిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించటంతో ప్రతిపక్ష సభ్యులు సభా బహిష్కరణ చేసారు

ఇది పార్టీ అంతరంగిక వ్యవహారాలకు సంబంధించినదని అందువల్ల సభలో చర్చించటానికి వీలులేదని స్పీకర్ అన్నారు.

1967 ఎన్నికల ఖర్చు రు.11 కోటు

న్యూఢిల్లీ, మే 12, పి.టి.ఐ

1967లో పార్లమెంటుకు రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలకు జరుపడానికి రు. 11 9533772 ఖర్చయిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తిలో పంచుకొన్నాయని నేడు లోక్ సభలో న్యాయశాఖమంత్రి శ్రీ పి గోవిందమీనన్ శ్రీ నంది గోయల్ వేసిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

మంత్రుల జవాబులు సరిగాలేవని లోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, మే 1 (యు.ఎన్ ఐ)

లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో నేడు హరిజన సంక్షేమం వివరాలలో మంత్రులు ఇచ్చే సమాధానాలపై ఈ విషయంలో మంత్రులనుండి సమాధానాలు లభించక పోవడంపై 30 నిముషాలసేపు వాగ్వివాదం జరిగింది

మురికివాడల నిర్మూలన, హరిజనులు, మురికివాడలలో నివసించే ఇతరులకు గృహనిర్మాణం వివరాలు తెలపడంలో లేదని. ఇవి గృహ నిర్మాణం పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన విషయాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ గోవిందమీనన్ శ్రీ బలరాజ్ మధోక్ తో చెప్పినప్పుడు ప్రతిపక్ష సభ్యులు తెలిపారు

ఢిల్లీలో మురికివాడలలో నివసించే ఏడు లక్షల మందికి కనీస సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ఏమి చర్యలు గైకొనాలనుకుంటున్నది? అని శ్రీ మధోక్ ప్రశ్నించారు

ఈ విషయంలో తనకు కొన్ని చిక్కులున్నాయని శ్రీ మీనన్ అన్నారు

చిక్కులున్నప్పుడు ఈ ప్రశ్నకు సమాధానమివ్వటానికి మీ రెందుకు అంగీకరించారు? అని శ్రీ హేమ్‌బారువా ప్రశ్నించారు.

ఒక సభ్యుడు ఒక మంత్రిని అయిన శాఖకు సంబంధించిన ప్రశ్న అడిగినప్పుడు ఆ మంత్రి ఆ ప్రశ్నను దానికి సంబంధించిన శాఖకు పంపాలని శ్రీ మోరార్జీ దేశాయి అన్నారు

సాంఘిక సంక్షేమశాఖ హరిజనులకు శాఖ సహాయ మంత్రి డాక్టర్ పూల్ రేణుగుహ చెప్పారు.

కలకత్తాలో బాష్పవాయువు ప్రయోగం

కలకత్తా, మే 12 (యు.ఎన్.ఐ)

ఫార్వర్డ్ బ్లాక్, మార్క్సిస్టు పార్టీ అనుకూలురైన ప్రభుత్వ వర్గాల వారు తూర్పు కలకత్తాలో నేడు బాంబులు, రాళ్ళతో దాడి చేయడంతో వారిని చెదరగొట్టడానికి పోలీసులు 11 రౌండ్ బాష్పవాయువు ప్రయోగించారు.

కలకత్తాలో విద్యా సంస్థలపై పెద్దపెట్టున నక్సలైట్ దాడులు

విద్యార్థులను తరిమివేసి సమాధాన పత్రాల చింపివేత

కలకత్తా మే 12 (పిటిఐ)

నక్సలైట్లు మావో నినాదాలు చేస్తూ నేడు కలకత్తా నగరంలో వివిధ భాగాలలో పరీక్షా కేంద్రాలపై విద్యా సంస్థలపై దాడులు చేశారు

కొంత సేపటి తరువాత నక్సలైట్లు విద్యా సంస్థలను తమ ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకొన్నారు. ఎన్ని గ్రూపులుగా జరుపుతున్న దాడులన్నీ నేడు వారు జరిపిన దాడులు పెద్దవి. కనీసం ఏడు పరీక్షా కేంద్రాలపై వారు ఈ రోజు దాడులు జరిపి బి ఎస్.సి., బి. ఏ (ప్రథమభాగం పరీక్షలు జరుగకుండా నిరోధించారు.

నక్సలైట్లు విద్యా సంస్థలలోకిదూరి బాంబులు పేలిస్తేలు ప్రాణే విద్యార్థులను తరిమివేశారు వారు ప్రాణిన సమాధాన పత్రాలను చింపివేశారు వాటి కేంద్రాలలో నక్సలైట్ తర్కిల పిల్ల పరీక్షలకు అంతరాయం కిల్గింది.

పశ్చిమ బెంగాల్‌పై పార్లమెంటు సలహా కమిటీ

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 12 (పి.టి.ఐ)

పశ్చిమ బెంగాల్ వ్యవహారాల పార్లమెంటు సలహా కమిటీ సమావేశాలను బాయ్ కాట్ చేయడానికి మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించినది

ఈ కమిటీ నిర్మాణం గురించి శ్రీ ఎ. పి బటరీ (కమ్యూనిస్టు మార్క్సిస్టు) నేడు రాజ్యసభకు ఆక్షేపణ తెలిపారు. ఈ కమిటీలోని తమ పార్టీ సభ్యులు రాజీనామాలను పంపారని అన్నారు. దీనిలో కనీసం బెంగాల్ విధాన సభ సస్పెండ్ చేయకముందు దానిలోనికల రాజకీయ పక్షాలన్నింటికి ప్రాతినిధ్యం ఇవ్వాలని ఉండేదని అన్నారు.

రేపు రాజ్యసభలో అంతరాతీయ పరిస్థితిపై చర్చ

న్యూఢిల్లీ మే 12 యు ఎన్ ఐ.)

రాజ్యసభలో ఈనెల 14వ తేదీ నాడు అంతర్జాతీయ పరిస్థితిపై చర్చ జరుపుతారు.

పంచాంగం

బుధవారం, మే 13

శ్వ శ్రీ శోభకృత్సంవత్సర సౌరమాన సాధారణవారు సంవత్సర వైశాఖ శుక్ల అమవస నక్షత్రం (తెల్లవారుజామున) గం. 5-12 నిల బరకు. తదుపరి పాడ్యమి ఆశ్లేష పాయంత్రం గం. 6-22 నిల బరకు. తిత్యాతి మిల. సూర్యోదయం గం. 5-44 నిల నుండి గం. 7-52 నిల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము. ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభము మరియు ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్వీకృతులేవనకూ కిడారంగ సంబంధ విషయములకూ, గృహనిర్మాణము మొదలగు పనులకూ, బంధుమిత్రుల నుండి శుభాయోపేక్షకూ శుభము కాదు.

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ, సంగీత, నాట్య కళల చిత్రరంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్వీకృతులేవనకూ, వివాహ రంగ సంబంధములకూ శుభము కాదు.

వ్యాపారి రంగం :- పండి, బంగారము, పట్టుకుళ్ళు, పేరు గల తెగను. మూ నెలు, మూ నెగింజలు, త్రిత్తి జనపనారి, యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

బుధవారం, 13 మే 1970

ధర్మవేదిక తీర్పు

భారత రాజ్యాధిపత్య పదవికి జరిగిన ఎన్నికలో పోటీచేసిన మాన్యులు శ్రీ వరహగిరి వేంకటగిరిగారు అకలంక పధావ విజయాన్ని పొందించారని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది:- కాలము మారిపోతుంది రాజకీయ రంగంనుండి వినబడుతున్న ఊహల గానం ఇంతటితో మూగబోయింది:- ముగియరం అన్నివిధాల శేయస్కరం:- జాతీయ రాజకీయాల ఆరోగ్యానికి విధిగా ఆవశ్యకం.

ఒక వంక రాజ్యాధిపత్య:- మరొక వంక అత్యున్నత న్యాయస్థానం:- రాష్ట్రపతి పదవిని మించిన అధికార పదవిలేదు:- దేశ పరిపాలనకు రాష్ట్రపతి పర్యాధిపత్య;- అదే విధంగా సుప్రీం కోర్టు భారత దేశానికంతటికీ ధర్మవేదిక:- ప్రజాస్వామ్యంలో కొన్ని విలువలున్నాయి:- అవి ప్రజాస్వామ్యం మనగడకు ఊపిరి;- వాటి ప్రాణప్రదంగా కాపాడాలి;- అవి వీరవించి, కనుమూసినవారు. ప్రజాస్వామ్య కళేబరం మిగులుతుందేగాని కీపబడి ఆగిపోతుంది:- కేవలం తల కాయలను లెక్కించి, సంఖ్యాబలంతో మూడోసారి పాలకులు కొందరికి లాభకరంగా ఉంటుందేగాని, సమాజాన్ని కలవితం చేస్తుంది.

శ్రీ గిరి ఎన్నిక చెల్లదేరదని సుప్రీం కోర్టులో కొందరు దరఖాస్తు వేశారు:- గెలుపు, ఓటమి,. అంశాలను అటుంచుదాము;- రాజ్యాధిపత్య ఎన్నిక జరిగిన విధానాన్ని ప్రశ్నించారు. అది సక్రమమో, అక్రమమో పరిశీలించి తీర్పు చెప్పవలసిందని అభ్యర్థించే ఎవకాశం ప్రజాస్వామ్య వ్యవస్థలో మాత్రమే పౌరులకు లభిస్తుంది.

ఇతర వ్యవస్థలలో అటువంటి హక్కు కలలోనూడా సామాన్యులకు లభించదు:- భావించడం సైతం ప్రమాదకరం:- వ్యక్తి స్వతసిద్ధ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలంటే ప్రజాస్వామ్య వ్యవస్థ ఒక్కటే శరణ్యం:- సోషలిజమ్ పేరిట ప్రాథమిక హక్కులను తుడిచివేయడానికి కేంద్రం చేసే ప్రయత్నాల ప్రమాదాన్ని ముందుగా గ్రహించి, మేధావులందరూ కలిసి వ్యతిరేకించకపోతే మన ప్రజాస్వామ్యానికి మనుగడ ఉండదు.

చరిత్రాత్మకమైన కేసులో రాష్ట్రపతి శ్రీ గిరిగారు మాతన పంథ్రదాయాన్ని పృష్ఠించి అన్యాపదేశంగా దేశానికి, పాలకులకూ ఆచరణ రూపంలో అమూల్యసందేశాన్ని ప్రబోధించారు.

ధర్మ వేదికముందు అందరూ సమానులు:- హోదాల ప్రమేయం ఉండకూడదు:- కాని రాజ్యాధిపత:- బదా, రాజ్యలాంఛనాలను విడవాడి, వ్యయంగా కోర్టుకు వెళ్ళారు:- న్యాయమూర్తులకు అంజలి ఘటించారు;- సత్యం చెప్పారు.

న్యాయమూర్తులు ధర్మవేదిక నియమావళిని అవ్యవధీతిని పాటించి, న్యాయస్థానం పవిత్ర దేవాలయంవంటిదని, దేశ జనావళికి అభయమిచ్చారు;- ఎంతటి మహోన్నతులయినా, వ్యక్తులు ప్రధానం కాదు;- ధర్మ చట్టాలను, కావలాలను, అందరూ మన్నించి తీరాల్సిన చట్టాలను అధిగమించే హక్కు ఎవరికీలేదు;- ప్రజాస్వామ్య వ్యవస్థలో అందరూ కావలాలను మన్నించాలి;. న్యాయస్థానాల తీర్పులను శిరసావహించాలి.

ఇంతకూ వివరించవలసిన అవసరం ఇటీవలి పరిణామాల రీత్యా ఏర్పడింది;- రాజ్యాధిపత్య అధికారాన్ని ఎవరూ ప్రశ్నించలేరు;- అదే విధంగా న్యాయస్థానాలను, న్యాయమూర్తుల తీర్పులను, స్వతంత్రాన్ని, ఎవరూ విమర్శించరాదు.

మనకు లిఖిత రాజ్యాంగం ఉన్నది; అందరూ రాజ్యాంగం ఏర్పరించిన సూత్రాలకు లోబడి తమ అధికారాన్ని వినియోగించాలి. రాజ్యాంగాన్ని సవరించే హక్కు పార్లమెంటుకు ఉన్నది;- ప్రాథమిక హక్కులను ఉపసంహరించే హక్కుపైతం ఉన్నదా ?- ఎంత మేరకు సవరించ వచ్చును ?- న్యాయశాస్త్రకోవిదులు విజ్ఞాభిప్రాయాలను ప్రకటిస్తున్నారు

సుప్రీంకోర్టుకు కావలాలను సవరించే అధికారంలేదు;- రూపొందించే అధికారం అంతకన్నా లేదు;- కావలాల అంతరాన్ని విపులీకరించే అధికారమూ, అంతర్మథనాన్ని అతకమించిన పభుత్వచర్యలు చెలరేగవని కొట్టివేసే అధికారమూ, రాజ్యాంగ సూత్రాలను వ్యతిరేకంగా ఉన్న కావలాలను తొలగించే అధికారమూ, ఉన్నాయి

న్యాయవాద సమాజ విన్నాణానికి కోర్టు తీర్పులు అవరోధంగా ఉన్నాయని అభ్యుదయవాదులు ఇటీవల విమర్శలు ప్రారంభించారు;- వాద ప్రతివాద విమర్శలని;- లోతు పాతులు తెలియని సామాన్యజనావళిని ఆకర్షించడానికి హానికర ప్రక్రియలను వినియోగించడం శోచనీయం;- అమలులో ఉన్న చట్టాల సమర్థించి న్యాయమూర్తులు తీర్పు చెప్పగలరు; వారికి రాజకీయ సంబంధాలతో సమేయం లేదు;- "లా" ప్రకారం ప్రభుత కొనసాగాలి.

"అభ్యుదయం" గురించి అహర్నిశలూ కలలు కనేవారు శ్రీ గిరిగారి పరవడి అంతర్యాన్ని అవగాహనచేసుకోవడం చాలాతేలికవనరం;- అత్యున్నత న్యాయస్థానాన్ని ఎలా గౌరవించాలో చెప్పారు;- ధర్మవేదిక యెదుట ఎలా వర్తించాలో మార్గదర్శనం చేశారు.

సుప్రీంకోర్టు తీర్పు అనంతరం, ఎన్నికలో వ్యక్తిగత ప్రధాన శ్రీ గిరిగారు విజయాన్ని పొందించారని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. అభ్యుదయ వాదానికి విజయం చేకూరిందనడం వ్యర్థప్రాయం:- రాష్ట్రపతి పదవి పార్టీ రాజకీయాలకు అతీతమైనది;- రాష్ట్రపతి భారత రాజ్యాధిపత.

అకలంక విజయాన్ని పొందించిన శ్రీ గిరిగారు బహుధా అభివందనీయులు;- మహోన్నత జాతీయవాయకులాయన;- స్వాతంత్ర్య సమర యోధునిగా, కార్మికలోక ప్రియబాంధవునిగా, మంత్రిగా, రాయబారిగా, గవర్నర్‌గా, పరిపాలనా దక్షునిగా, దేశానికి ఎనలేనిసేవచేశారు;- 1954లో కేంద్ర మంత్రిపదవికి రాజీనామా యిచ్చి ఆత్మవంతుడనిపించుకున్నారు. ఒక పొరిమాట యిచ్చిన తరువాత (బ్యాంకు ఉద్యోగులకు) ఆ మాటమీద నిలబడి తీరాలని ఆనాడు పండిత నెహ్రూకు చెప్పగలిగారు;- ఇవాళ కేసులో ప్రజాస్వామ్య విలువలనూ, ధర్మవేదిక అధికారాన్ని కొనసాగించి అందరికీ ఆదర్శ ప్రాయులయారు;- రాజ్యాధినేతగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించగలరని జాతికి ఆశ కలిగించారు;- పరిశుద్ధాత్మకమయిన కేసుమండి ఉదయించిన ఆశాకిరణాలని.

దేశం ఎదుర్కొనే ఆహార సమస్యల సమగ్ర పరిశీలన

నివేదిక తయారీకి ఐదు ఉపసంఘాల ఏర్పాటు

న్యూఢిల్లీ 12 (యు.ఎన్.ఐ)

కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగజీవన్ రామ్ అధ్యక్షతన జాతీయ ఆహార వ్యవహారాల కాంగ్రెస్ మహాసభ ఇక్కడి ప్రారంభమైంది

దాదాపు మూడు వందలమంది ప్రతినిధులు పాల్గొంటున్న ఈ మహా సభలో చర్చ నీయాంశాలను నిర్ణయించనున్నారు ఐదు ఉపసంఘాలుగా ఏర్పడి దేశం ఎదుర్కొంటున్న ఆహార సమస్యకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించబోతున్నారు

ఇతర వివరాలతో పాటు ఈ కమిటీ పని దేశపు ప్రజానీకపు ఆహార అవసరాలు పోషకాహారం ఆహారధాన్యాల ఉత్పత్తి సమస్యలు, కార్యక్రమాలు, పంపకం మార్కెటింగ్, నిల్వ యం తియ్యారీ మొదలగు అంశాలను చర్చించనున్నాయి

ఈ ఐదుకమిటీలను వాటి నివేదికలను ఆహార వ్యవహారాల కాంగ్రెస్ మహాసభకు అందచేస్తాయి

మహాసభ చివరన ఆహారవ్యవహారాల కాంగ్రెస్ సభ్యత్వానికి తగిన సిఫార్సులు చేస్తుంది

ఆహార అవసరాలపరంగా పోషకాహార సమస్యలను పరిశీలించి కమిటీ దేశపు ప్రాథమిక ఆహార అవసరాలతో పాటు స్త్రీలు పిల్లలపరమైన ఆహార సమస్యలను ప్రాధాన్యాన్ని ఇస్తుంది వివిధ ప్రాంతాలలోకల ఆహార అలవాట్లను పోషకాహార అవసరాలను వాటి విలువలను ఈ కమిటీ పరిశీలించి పోషకాహారంపట్ల ధరలమధ్య సమన్వయాన్ని సాధించడానికి తగిన సూచనలను ఈ కమిటీ చేస్తుంది.

ఆహార ఉత్పత్తి కమిటీ ఆహార ధాన్యాల ఉత్పత్తి కార్యక్రమాన్ని, ఆహార ధాన్యాల ఉత్పత్తికి సంబంధించిన విభిన్న సమస్యలను పరిశీలిస్తుంది ఇది ఆహార ఉత్పత్తి కార్యక్రమాలకు కేటాయించే నిధులను పరిశీలించి సంబంధమైన ఏర్పాట్లను పరిశీలించి, అవసరమైన ప్రదేశాలలో ఎక్కువ నిధుల కేటాయింపునకు సిఫారసు చేస్తుంది ఇది కాయధాన్యాలు, అలంకరణ ఆహారపదార్థాల అవసరాలను కూడా పరిశీలిస్తుంది

పంపకం, మార్కెటింగ్, సరఫరా మరియు పటడం మొదలగు అవసరాలను పరిశీలించే కమిటీ పెరుగుతున్న ఆహార ధాన్యాల ఉత్పత్తి దృష్ట్యా ఈ సమస్యలను పరిష్కరించుతుంది ఆహారధాన్యాల ప్రక్రియకు నిలువ చేయడానికి ఉన్న సౌకర్యాల విస్తరణను గురించి, ఆహార ధాన్యాలు, కాయధాన్యాల ధరలను గురించి చర్చించుతుంది. అవసరకాలంలో ఉపయోగించుకొనడానికి ఏర్పరచవలసిన నిల్వలను గురించికూడా ఈ కమిటీ పరిశీలిస్తుంది.

బాల్య కమిటీ ఆహార ధాన్యాల ఉత్పత్తికి ప్రజా సహకారాన్ని సాధించే విధమైన తగిన ప్రతిపాదనలను సిద్ధంచేసుంది. గ్రామీణ పాంతాలలోని నిరుద్యోగ సమస్య పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలు గత్యంతరాలు అర్థికలక్ష్యాలు. దీర్ఘకాలిక సామాజిక లక్ష్యాలను ఇది చర్చిస్తుంది.

విదేశ కమిటీ ఆహారధాన్యాల ఉత్పత్తికి ఉపకరించే పరిశోధనలు సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుటకు కల్పించవలసిన సౌకర్యాలను చర్చిస్తుంది. వ్యవసాయ శాస్త్రజ్ఞులు రైతుల మధ్య సమన్వయాన్ని సాధించడానికి సూచనలను చేస్తుంది

హిందీపండితుల శిక్షణ పరీక్షల గడువు పొడిగింపు

హైదరాబాద్, మే 12

1969 డిసెంబరులో జరిగిన సీనియర్ టీచర్లు నేడు హిందీపండిత శిక్షణ పరీక్షలలో తప్పిన అభ్యర్థులు సర్టిఫికేట్లతో ఫీజు చెల్లించడానికి 1970 మే 16వ తేదీ వరకు తిరిగి గడువును పొడిగించినట్లు ప్రభుత్వ పరీక్షల కమిషనరు కార్యాలయం జారీచేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

దరఖాస్తులు, హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల కమిషనరు కార్యాలయానికి 1970 మే 20వ తేదీలోపాటికి అయా సంస్థల అధిపతుల ద్వారా చేరాలి. ఈ గడువు తరువాత వచ్చే దరఖాస్తులను పరిశీలించరు.

దురాపూర్ కాలేజి ప్రోకర్ అదృశ్యం

దురాపూర్ మే 12 (యు ఎన్ ఐ)

ఇక్కడి ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ శ్రీ పి. వి. రాయుడు గత శనివారం నుండి కనబడటంలేదు అదే రోజు మార్కెటునుండి శ్రీ రామస్వామి ఇంటికి తిరిగి వచ్చారు అతనిగురించి ఆయన వివరించలేదు.

పోలీసులు అయన అచూకీ కనుగొనటంలో ఇప్పటిదాకా కృతకృత్యులు కాలేదు

సింథెటిక్ ప్రొడక్ట్స్ సిబ్బంది సమ్మె సరియం

హైదరాబాదు, మే 12

రాష్ట్ర హైకోర్టు తీర్పు సమర్థించి గ్రాట్యుటీ ఎదురు అడుగుతున్నారు కాని సిబ్బంది సమర్థించుకొన్నట్లుగా పరిశీలించడంలేదు కాని యాజమాన్యం వారు అంగీకరించి ఎక్కడోంది పక్షంలో కొటికి మండి సమ్మె జరుగవలసిరాగా ఇయా కెమికల్ అండ్ సింథటిక్ ప్రొడక్ట్స్ సిబ్బంది సమాంతరంగా నిల్లియించనున్నారు

ఈ విషయమై జరిగిన సిబ్బంది సంఘం అధ్యక్షులు సమావేశంలో నిర్ణయించుకొన్న నిర్ణయాలను అధ్యక్షుడు శ్రీ నిరంజనులు ప్రకటనలో తెలియజేశారు

హర్యాన విధానసభకు అధికార కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

చండీగఢ్, మే 11 పి.టి.ఐ

హర్యానా విధాన సభకు హిస్సార్ జిల్లాలోని ఎల్లనాబాదు నియోజకవర్గం నుండి జరిగిన ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఓం ప్రకాశ్ నేడు ఎన్నికయ్యారు

శ్రీ ఓం ప్రకాశ్ తమ సమీప ప్రత్యర్థి స్వతంత్ర అభ్యర్థి జనతాపార్టీ 18746 ఓట్ల ఆధిక్యతతో గెలిచారు పద్నాలుగు ఉన్నది

కంపెనీల లాభాలపై పరిమితి విధించడానికి మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, మే 12 (యు ఎన్.ఐ)

పారిశ్రామిక సంస్థల లాభాలపై పరిమితి విధించేందుకు పరిశ్రమాభివృద్ధి కంపెనీ వ్యవహారాల మంత్రి శ్రీ పక్రుద్దిన్ అలీఅహ్మద్ నేడులోక్ సభలో వివరించారు.

పన్నులు తీసివేసిన పిమ్మట ఉత్పత్తి సంస్థల పాటలాభం రకారం ఉన్నదని అయితే వ్యవస్థ నూలు, రసాయనాలు మున్నగు కొన్ని పరిశ్రమలలో మాత్రం ఈ లాభం 14 నుండి 18 శాతం వరకు ఉన్నదని శ్రీ అహ్మద్ శ్రీ కె. ఎల్. నరసింహ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

"లాభాలపై పరిమితి విధించటంవల్ల అభివృద్ధి కుంటుపడుతుంది కనుక అలా చేయటం సరికాదని" ఆయనఅన్నారు.

లాభాల మొత్తాలను తగించి చూపేందుకు అనేక విషయాలకు సంబంధించిన ఖర్చులను మొత్తం లాభంలో నుండి తీసివేస్తున్నారని ఆయనఅంగీకరించారు

ఇలాంటి ఖర్చుగా తగ్గించేందుకు సరిక్రమంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొన్నదని, దీనివల్ల కొంతవరకు నియంత్రించేటట్లు ఉన్నదని ఆయన తెలిపారు

దొంగలెక్కలు చూపిన వారిపై

మెదక్ జిల్లాలో అభివృద్ధి కృషిపట్ల కలెక్టర్ హర్షం

సంగారెడ్డి, మే 12

సంగారెడ్డి అందోల్ మెదక్ నిద్దిపేట తాలూకాలలో 1969 జూలై 1వ తేదీన అమలుకు తీసుకొన్న గ్రామీణ అభివృద్ధి పథకాల్లో జరిగిన కృషిని మెదక్ కలెక్టర్ శ్రీ ఎస్. చక్రవర్తి సమీక్షించారు ఈ పథకం కింద అందు బాటులోవున్న పెద్ద మొత్తాలను రుణాలను కనీస వేతనాలు చెల్లించడానికి వెంటవెంటనే వినియోగించు కొనవలసిందని అధికారులను అధికారులను కోరారు

సహకార బ్యాంకులకు రాలసిన రుణాలు చాలవరకు తిరిగి వసూలు అయ్యేటట్లు చూడవలసిందన్నారు.

ఏరియా అభివృద్ధి పథకం జయప్రదంగా కొనసాగడానికి తగు చర్యలు తీసుకొన వలసిందని జిల్లా కలెక్టర్ బి. డి. వోలను విజ్ఞప్తి చేసారు. ఇంతవరకు గ్రామాలలో జరిగిన కృషిపట్ల అయన హర్షం వ్యక్తపరిస్తూ అధికారులను అభినందించారు.

మద్రాస్ మంత్రుల విశ్రాంతికి ప్రత్యేకగది

మద్రాస్, మే 12 (యు ఎన్ ఐ)

తమిళనాడు పచిశాలయ భవనంలో, ముఖ్యమంత్రి మంత్రులు, కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు విశ్రాంతి తీసుకొనటానికి ఉపయుక్తమైన విధంగా, వల్లలేని రూపాయల వ్యయంతో ఒక గదిని నిర్మిస్తున్నారు.

స్పీకర్ ఛెంబర్‌ను ఆనుకొని ఉండే ఈ గదిని పాశ్చాత్య పద్ధతులో అలంకరిస్తున్నారు. దానిలో ఒక కొలను కాకరిలు కూడా పెడుతున్నారు.

జనవాక్యం

విదేశీ సాంస్కృతిక కేంద్రాల సిబ్బంది

ఆర్యా

దేశంలోని అమెరికన్ సాంస్కృతిక కేంద్రాలలో పనిచేయడంవల్ల వివిధ కారణాలవల్ల 43 మంది భారతీయ ఉద్యోగులు విధుల్లోనుండి తొలగిస్తున్నారు. వారికి కొత్త ఉద్యోగాలను కల్పించడంలో అమెరికన్ రాయబార కార్యాలయం కృషిచేస్తున్నట్లు తెలుస్తున్నది. విలువ కొత్తగా ప్రారంభించి పనిచేస్తున్న ఉద్యోగులకు మాత్రమే ఈ కొత్త కార్యాలను కలుగజేస్తున్నారు. ఏతే తక్కువలో ప్రారంభించి పనిచేస్తున్న వారు చాలమంది ఉన్నారు. జిల్లా హైదరాబాదులోనే 12 మంది ఉద్యోగులు ఉన్నారు. వారంతా దాదాపు నడి 15 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. వారికి కూడా ప్రత్యామ్నాయంగా ఉద్యోగ అవకాశాలను కల్పించాలని లేదా వ్యాపారంలో నిలదొక్కుకొనడానికి ఆర్థిక సహాయాన్ని అందించేయాలని అమెరికా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను. సమస్యను సానుభూతితో పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాను

బంగారు లక్ష్మీనరసింహ

హైదరాబాదు

* * *

కొడిమ్యాలలో బస్సు షెల్టర్ అవశ్యకత

ఆర్యా,

జగిత్యాల తాలూకా కొడిమ్యాల గ్రామానికి దాదాపు పాలుసంవత్సరాల నుండి ఆర్.టి.సి. బస్సులు నడుస్తున్నాయి. ఈ గ్రామంలోని బస్సు స్టేజీలో బస్సులనిచ్చే ప్రయాణికులు ప్రయాణికులు నిలుచుండడానికి షెల్టర్ లేని కారణాన ఇబ్బందులు కలుగుతున్నాయి ముఖ్యంగా ఎండాకాల వర్షాకాలంలో స్త్రీలు, పిల్లలు పాపాలతో పాటు బస్సుల నిమిత్తం నిలుచుండడం కష్టమవుతున్నది కొడిమ్యాల బస్సుస్టేజీనుండి గ్రామ ప్రజలకు పరిసరాలలోని అనేక చిన్నచిన్న గ్రామ ప్రజలు కూడా ప్రయాణం చేస్తూంటారు.

కాబట్టి కొడిమ్యాల గ్రామంలోని బస్సుస్టాండులో షెల్టర్ నిర్మించి ప్రయాణీకులకు సౌకర్యం కల్గించాలని ఆర్ టిసి. అధికారులకు మనవి చేస్తున్నాను.

జి.రాజన్న

కొడిమ్యాల

* * *

దేవరకొండటీచర్ల సమస్యలు

ఆర్యా

దేవరకొండ పంచాయతీ సమితికి చెందిన పాఠశాలల ఉపాధ్యాయులకు నెలజీతాలు క్రమంగా అందడంలేదు ప్రతి నెల 10,15 తేదీలకుగాని జీతాలు ఇవ్వడంలేదు కొద్దిపాఠశాలల పాలవాళ్ళు ఉపాధ్యాయులకు ప్రతి నెల మొదటి తేదీన జీతాలు అందజేయడం వల్ల చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు

కాబట్టి దేవరకొండ పంచాయతీ సమితికి చెందిన పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రతి నెల మొదటి తేదీన జీతాలు అందే ఏర్పాటు చేయాలని విద్యాశాఖాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

వి. సత్తయ్య

దేవరకొండ కార్యదర్శి

ప్రాథమికోపాధ్యాయ సంఘం

* * *

సిరిసిల్లలో మానేరుపై వంతెన

ఆర్యా

సిరిసిల్లలో దాదాపు ఇరవై వేలకు పైగా జనసంఖ్య ఉన్నది గ్రామంలో పద్మశాలీల సంఖ్య ఎక్కువగా ఉన్నది. వ్యాపారానికి కూడా అనువైనచోటు హైదరాబాదు పట్టణం దూరంగా ఉండడంవల్ల, బస్సు సౌకర్యాలు ఎక్కువగా లేకుండడం వల్ల ఈ గ్రామంలో వ్యాపారం అభివృద్ధి పథంలోనడవడానికి అవకాశం కలుగుతున్నది ఇతర పట్టణాలకు విరుద్ధ మార్గాలపరంగా ఉండడం వల్ల ఆ పట్టణాలు వ్యాపారపరంగా అభివృద్ధి చెందుతున్నాయి, సిరిసిల్లలో కూడా వ్యాపారం అభివృద్ధి చెందడానికై మానేరునదిపై వంతెన నిర్మించటయితే సిద్ధిపేట. హైదరాబాదుకు దగ్గరమార్గం ఏర్పడి వ్యాపారం ఎంతో అభివృద్ధి చెందుతుంది అనవసరంగా కొత్త పరిశ్రమలకు లైసెన్సులు ఇవ్వడం వల్ల పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి అవకాశం కలుగుతుంది. కాబట్టి సిరిసిల్ల పరిశ్రమలకు ప్రోత్సాహం కల్గించేటట్లు చేయగలరని విద్యాశాఖాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

వి. సత్తయ్య

దేవరకొండ కార్యదర్శి

ప్రాథమికోపాధ్యాయ సంఘం

* * *

ఫీలుఖానాలో ఆటలకు స్థలం ఆవశ్యకత

ఆర్యా

ఫీలుఖానా సుభాష్ నగర్‌లో బాలబాలికలు ఆటపాటలకు ప్రాథమికోన్నత పాఠశాలయం లేదు ఇప్పుడు బాలురందరు సమీపంలోగల ప్రయత్నంచి విశాలమైన గ్రౌండు చేసి కొట్టి ఆడుకునే వారు తోడ్పడాలి

టి. రామదాసు

ఫీలుఖానా.

* * *

ధర్మపురికి విద్యుచ్ఛక్తి సరఫరాలో ఆటంకాలు

ఆర్యా

ధర్మపురి గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా దాదాపు 12 సంవత్సరాలయింది. విద్యుత్ సరఫరాలో ఏవో అవాంతరాలు ఎప్పుడూ వస్తూనే ఉంటున్నాయి పండుగలు పర్వదినాలు కడుకుల సందర్భాలలో కరంటు ఆగిపోవటం మూలాన ప్రజలు ఎన్నో బాధలకు గురి అవుతున్నారు. కరంటు ఆపివేయడంవల్ల పనిమానుకోవలసి వస్తుంది. బావులపైన ఎలెక్ట్రిక్ మోటారులు పని ఆగిపోయి అనేక వేల రూపాయల నష్టం వస్తున్నది. వెలుతురు దాదాపు పదిహేను గంటలు కరంటు ఆగిపోతున్నది. కరంటుబిల్లు మాత్రం అధికంగా వసూలు చేస్తారు. కాని ఎలాంటి అభివృద్ధిని గ్రామంలో గమనించటంలేదు. అధికారులకు కాయితాలు ఎన్ని వ్రాసినప్పటికీ ఈ విషయంలో వారు ఎలాంటి శ్రద్ధ తీసుకోవటంలేదు. గ్రామంలో ఈ సమస్యలన్నీ లగించి విద్యుత్తును ఇంకా సమర్థవంతంగా అధికారులను కోరుతున్నాము.

ఎస్. కిష్టయ్య

పి. లక్ష్మణ్

ధర్మపురి

* * *

ఆర్మూర్ వీధి విద్యుద్దీపాలు

ఆర్యా

ఆర్మూర్ పట్టణంలోని డి. ఎన్. రోడ్డు వీధిలోని విద్యుద్దీపాలు ఇటీవల కొలది నెలలుగా పనిచేయడం లేదు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తెచ్చి సత్వరమే పరిష్కరించలేదు

అమావాస్య చీకటిరోజులలో రాత్రి సమయాలలో ఈ వీధిలో సంచరించేవారు పెక్కు సమస్యలకు లోనవుతున్నారు. ఇప్పటికైనా దుస్థితిని పరిశీలించి అధికారులు ఇకనైనా పరిష్కరించడానికి సానిక ముని సిపల్ అధికారులు ఇకనైనా పరిష్కరించేటట్లు కోరుతున్నాము.

జె. ఎస్. బాబు.

ఆర్మూర్. ఎస్. అశన్న.

అవుసాపూరం గ్రామంలో దోపిడీ

హైదరాబాద్, మే 12

హయాత్ నగర్ పంచాయతీ సమితిలోని అవుసాపూరం గ్రామంలో కొందరు వ్యక్తులు విద్యుత్ సరఫరా నిలిపివేసి శ్రీ కొలిపాలరాయణ ఇంటిలో దోపిడీ చేసారు. దోపిడీచేసిన వారిలో ఇద్దరు దొంగలారని, మరో ఇద్దరు వర్షారారని కొండాపురం పంచాయతీ గ్రామ పంచాయితీ శ్రీ జి పరిపీంహ ద్వారా సమాచారం తెలిసింది

కొత్త టెలిఫోన్ చార్జీలు

హైదరాబాద్, మే 12

హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాలలో టెలిఫోన్ రుసుము ఈనెల 15వ తేదీనుండి పెరుగుతున్నాయని సమాచారం లోని టెలిఫోన్ జిల్లా మేనేజరు కేంద్రీకృత ప్రదేశాలలో నిల్లడి చేశారు. జంటనగరాలలో టెలిఫోన్ వాడేందుకు దూరతో ఒకరోజు గంటాడు కొడానికి టెలిఫోన్ వాడేందుకు మొదటి మూడు నెలలో 150 కాల్స్‌కు చార్జీ ఏమీ ఉండదు అతిక్రాంతి 600 కాలు వాడితే ప్రతిదానికి 15 పైసలు చొప్పున, 750 కాలు తిరిగాక ప్రతి కాలికి 20 పైసలు చార్జీ విధిస్తారు.

రపీరత్

ప్రతిరోజూ ఉదయం 10-30

విజయ గౌరి

తా ఎన్. టి. రామారావు, పద్మిని కలంగి వగైరా

ప్రభాత్

రోజూ ఉదయం 11-30 ఆట

ధాన్యమే ధనలక్ష్మి

పద్మిని రాగిణి జెమినీ గణేశ్, చంద్రబాబు

15వ తేదీ నుండి బాపామరదలు

అపూర

మే 13, 14 తేదీలు

రోజూ ఉదయం 11-30 ఆట

రాజనందిని

ఎన్. టి రామారావు అంజలీదేవి ఆర్. నాగేశ్వరరావు

రాజేశ్వరి (సికిందరాబాదు)

నేడే చూడండి

ఉదయం 11-00 గంటలకు

భలే మాస్టారు

తా॥ ఎన్. టి రామారావు కృష్ణం రాజు, రాజబాబు, అంజలీదేవి కాంచన, షీలా

15వ తేదీ శుక్రవారంనాడు ఉ॥ 11-00 గంటలకు గొప్ప ప్రారంభం

వయోభేదంలేకుండా వృద్ధులను, యువకులను సమానంగా ఆనందపరిచే

ఏ.యం.ప్రొడక్షన్స్

మామంచి అక్కయ్య

నిర్మాత: కె. చందమోహన్

దర్శకత్వం: వి. రామచంద్రరావు

డైరెక్షన్ అండ్ సూపర్విజన్: వి.యస్.ఆర్. స్వామి

కోభనబాబు, కాంతారావు, నాగభూషణం, కృష్ణ, కె.అక్క విజయ, రాజశ్రీ, గీతాంజలి, పద్మనాభం, రాజబాబు, సూర్యకాంతం, రమాప్రభ.

బసంత్ - హైదరాబాదు రాజేశ్వర్ - సికిందరాబాదు

శుక్రవారం, శనివారం, ఆదివారం 4 ఆటలు:

ఉదయం 11-00, 2-30, 6-00, 9-30

రాజరాజేశ్వరి - వరంగల్ మందరు - ఖమ్మం ప్రభాత్ - నిజామాబాద్

శ్రీ పద్మ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!!

రోజూ 3 ఆటలు: 2-15, 6-15, 9-30



రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్

ధర్మదాత

నిర్మాత: తమ్మారెడ్డి కృష్ణమూర్తి

దర్శకత్వం: సంజీవి

సంగీతం: పెండ్యాల

లక్ష్మీథియేటర్ రిలీజ్

శాంతి హైదరాబాదు, ఎయిర్‌కూలు అంజలి సికిందరాబాద్ రామా వరంగల్

అశోక్ నిజామాబాద్ శ్రీనివాస్ ఖమ్మం అశోక్ మహబూబ్‌నగరు

అధికార కాంగ్రెస్‌లో లక్ష్య వైరుధ్యాలు

పూర్తి పరిణామం రావడానికి సమయం పడుతుందని జగజీవన్‌రామ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 12 పి.టి.ఐ.

పాతకాంగ్రెస్‌లోని విభిన్న సిద్ధాంతీ మన స్థత్వాలు కలవారు తమ విశ్వాసాలనుబట్టి ఆయా వర్గాలుగా విడిపోయి, కొత్తవర్గాలుగా ఏర్పడటం ఇప్పుడే ప్రారంభమైనదని ఇది పూర్తి కావడానికి ఇంకా చాలా కాలంపడుతుందని అధికార కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జగజీవన్ రామ్ అన్నారు.

ప్రెస్‌క్లబ్ సమావేశంలో మాటాడుతూ చిలీ అనంతరం కూడా తమ పార్టీకి "రాజకీయపార్టీ" స్వరూప స్వభావాలు వచ్చాయనితాము చెప్పుకోజాలమని శ్రీ జగజీవన్ రామ్ అన్నారు.

చీలిక అనంతరం ఉభయ కాంగ్రెస్ పార్టీలకు పాత కాంగ్రెస్ లక్షణాలు కొంతవరకు వచ్చాయని ఆయన అన్నారు.

పార్లమెంట్యేతర నిచ్చిన తిరువాతి భిన్నభిన్న సైద్ధాంతిక విశ్వాసాలుకల యువకులు కాంగ్రెస్‌లో కొనసాగారు కొందరుమాత్రం అలవాటుగా కాంగ్రెస్‌లో ఉండిపోయారు మరికొందరు కాంగ్రెస్ విధానాలు సిద్ధాంతాలలో విశ్వాసంవల్ల కాంగ్రెస్‌లో ఉండిపోయారు ఇంకొందరు తమకు ఏ సిద్ధాంతాలపట్ల విశ్వాసం లేకపోయినా కాంగ్రెస్‌లో కొనసాగడం ద్వారా తమ వ్యక్తిగత ప్రయోజనాలను సాధించుకోవడానికి కాంగ్రెస్‌లో ఉండిపోయారు అంటమాత్రనే కాంగ్రెస్‌లో భిన్న సైద్ధాంతిక మనస్తత్వాలు కల వ్యక్తులు కొనసాగారు.

కాంగ్రెస్‌లో వచ్చిన చీలిక సైద్ధాంతిక ప్రమేయంతో తాను భావించుకున్నానని, ఇందుకు ఫరీదాబాద్ కాంగ్రెస్‌లో శ్రీ నిజలింగప్ప ప్రసంగమే నిదర్శనమని శ్రీ జగజీవన్ రామ్ అన్నారు.

సైద్ధాంతిక విభేదాలుకూడా వ్యక్తమైనప్పుడు అవి వ్యక్తిగత విభేదాలుగానే ప్రచారమౌతూ ఉంటాయని ఆయన అన్నారు

కాంగ్రెస్ అధ్యక్షుడుగాను, కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగాను - రెండు పనులలో కొనసాగడంపై వచ్చిన వివాదాన్ని గూర్చిన ప్రశ్నకు సమాధానం చెబుతూ దీనిపై వివాదానికి దిగకూడదని అన్నారు

సంసారాధీకుల భిన్నాభిప్రాయాలు పార్లమెంట్‌లో పూర్తి మెజారిటీ లభించలేదని శ్రీ జగజీవన్ రామ్ అన్నారు.

విద్యుచ్ఛక్తిబోర్డు తాత్కాలిక సిబ్బంది ఊరేగింపు

హైదరాబాద్ మే 12

విద్యుచ్ఛక్తిబోర్డులోని దాదాపు 5 వేలమంది కార్మికులను సంవత్సరాల తరబడికూడా తాత్కాలిక ప్రాతిపదికపైనే ఉంచుతూ వస్తున్నదని వారి యెడల వివక్షతతో వ్యవహరిస్తున్నారని విద్యుచ్ఛక్తిబోర్డు తెలంగాణా సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో విమర్శించారు. ఎలాంటి హామీతో నిమిత్తంలేకుండా అన్ని స్థాయిల కార్మికుల ఉద్యోగాలకు రక్షణను, భద్రతను బోర్డు కల్పించాలని ఆయన కోరారు.

మిగతావారికిచ్చే 4 శాతం బోనస్ పనికి వేతనంలో 15 శాతం అదనపు సొమ్మును తాత్కాలిక సిబ్బంది పొందలేకపోతున్నదని, దీనివల్ల విద్యుత్ కుండా ఆదివారం మినహా పెలవు రోజులలో వారితో పనులు చేయిస్తున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీనీ వారు ఎలాంటి శ్రద్ధ తీసుకోవడం లేదని కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని ఆయన తెలియజేసారు.

తమ సిబ్బందులను తొలగించే బదులు పరిస్థితి మారాలని సూచించాలని కోరుతూ తాత్కాలిక సిబ్బంది, త్వరలోనే కార్మికమంత్రిదగ్గర ఊరేగింపుగా వెళ్తారని ఆ ఊరేగింపులో పాల్గొనవలసిందిగా ఆయన పత్రికాప్రకటన విజ్ఞప్తి చేసారు.

రాజస్థాన్ విధానసభ సమావేశం వాయిదా

జయపూర్, మే 12 (యు.ఎన్.ఐ)

ముప్పావు గంటసేపు సభలో గందరగోళ పరిస్థితి ఏర్పడటంతో రాజస్థాన్ విధానసభ స్పీకర్ శ్రీ నిరంజన్ నాథ్ ఆచార్య నేడు సభను వాయిదా వేసారు

ఎంతసేపటికీ సభను వాయిదా వేసిందీ స్పీకర్ ప్రకటించలేదు.

వాయిదా తీర్మానాన్ని చర్చించడానికి స్పీకర్ అనుమతించకపోవడంతో సభలో అల్లరి భేరులు మోగింది.

కాంగ్రెస్‌లోని ఒక వర్గానికి చెందిన వారు పోలీసు సహకారంతో రాష్ట్రంలో కులతత్వాన్ని రేచగొడుతున్నారని ఇటీవల ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రఘురామ్ మిర్దా చేసిన ఆరోపణపై చర్చ జరుపవలసిందిగా సభ్యులు పట్టుపట్టారు

ప్రతివాదనను త్రోసిపుచ్చుతూ స్పీకర్, ఇది కాంగ్రెస్ ఆంతరంగిక వ్యవహారమని అభిప్రాయపడారు.

కాంగ్రెస్ ఆంతరంగిక వ్యవహారమైనప్పటికీ రాష్ట్రంలోని శాంతిభద్రతలకు సంబంధించిన విషయం కాబట్టి చర్చ జరుపడానికి అనుమతించాలని సభ్యులు కోరారు.

రాష్ట్ర భూదాన యజ్ఞ మండలి ఏర్పాటు

హైదరాబాద్, మే 12

ఆంధ్ర ప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షుడు, శ్రీ ప్రభాకర్ అధ్యక్షుడుగాను, హైదరాబాద్ భూదాన వితరణ సంఘం కన్వీనరు శ్రీ యు. కేశవరావు ఉపాధ్యక్షుడుగాను ఆంధ్ర ప్రదేశ్ భూదాన యజ్ఞమండలిని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

ఈ క్రింది వారు మండలిలో సభ్యులుగా ఉంటారు:

శ్రీ వి. బ్రహ్మం, కడప జిల్లా నవ నిర్మాణ సంఘం కార్యదర్శి, శ్రీ బి. వెంకట రమణారావు, సర్వోదయ మండలి కన్వీనర్, శ్రీ కె. కోదండ రాంరెడ్డి కోశాధికారి, ఆంధ్ర ప్రదేశ్ సర్వోదయ మండలి, శ్రీ జి. మాణిక్యరావు, అఖిలభారతీ గ్రామసేవా సంఘం మండలి కార్యదర్శి, హైదరాబాదు శ్రీ పి. వి. చారి, కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ సర్వోదయమండలి, హైదరాబాదు, శ్రీ మురిభి శేషశర్మ, అధ్యక్షుడు ఆం. ప్ర. సర్వోదయమండలి, మహబూబ్‌నగర్. శ్రీ ఈమారి సూర్యనారాయణ, తూర్పు గోదావరి జిల్లా శ్రీ గడ్డం సత్యనారాయణ, నిర్మాణ కార్యకర్త విశాఖపట్నం జిల్లా. శ్రీ ఆర్. కె. రామ, కర్నూలు జిల్లా.

విద్యాశాఖ డైరెక్టరుకు ఉపాధి కోల్పోయిన టీచర్ల మెమొరాండం

హైదరాబాద్, మే 12

ఉద్యోగాలను కోల్పోయిన సుమారు రెండువందల మంది ఉపాధ్యాయులు ఇటీవల విద్యాశాఖ డైరెక్టరును కలసి తమపట్ల వివక్షతను పరిష్కరించవలసిందిగా కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందజేసారు

లోడ ఈ ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ సెలక్షన్ కమిటీ చేతనియామితులైనవారు. బి. ఇడి ట్రేనింగ్ కోర్సు పూర్తి చేసి నిమిత్తం విద్యా కళాశాలలో చేరారు శిక్షణ ముగిసిన పిదప ఉద్యోగవిశాఖాలు కలిగించడంలో జరిగిన జాప్యంవల్ల ఆందోళనను విద్యాశాఖ డైరెక్టరుకు నివేదించారు.

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ

తేది: 12-5-1970

తెల్ల జొన్నలు	83-00	85-00
చపా	58-00	60-00
పచ్చ	52-00	64-00
పసుపు	350-00	355-00
కందులు	110-00	116-00
ఎర్రకందులు చిన్నవి	95-00	108-00
పెసలు	105-00	110-00
మినుములు	100-00	110-00
శనగలు	106-00	108-00
ఉలవలు	46-50	47-50
బెల్లము	40-00	55-00
పట్టలు	58-00	60-00
తైదలు	49-00	50-00
మక్క జొన్నలు	62-00	65-00
మిర్చి	450-00	500-00
చింతపండు	135-00	200-00
ఎల్లిగడ్డ	100-00	160-00
ఉల్లిగడ్డ	22-00	26-00
గోధుమలు	95-00	115-00
ఎర్ర గోధుమలు	—	
కుసుమలు	134-00	136-00
నువ్వులు	260-00	300-00
ఇలాతి పలుకులు చిన్నవి	—	—
ఇలాతిపలుకులు పెద్దవి	250-00	260-00
ఆముదాలు	128-00	129-00
పెద్ద కందిపప్పు	148-00	156-00
చిన్న కందిపప్పు	130-00	138-00
మినపపప్పు	138-00	144-00
పెసరపప్పు	136-00	146-00
శనగపప్పు	118-00	120-00
పిరిశనగపప్పు	116-00	118-00
నవధాన్యాలు	165-00	215-00
ఇలాతికాయ	135-00	150-00

మే 15వ తేదీ శుక్రవారం గొప్పవిడుదల

ముంతాజ్ "కేబరే" నృత్యం చూచి ఆనందించండి

తిరుపతి పిక్చర్స్

'హమ్‌జోలి'

(ఈస్మన్ కలర్)

దర్శకత్వం: రామన్న

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

జితేంద్ర, లీనాచందావర్కర్ ప్రాణ్, శశికళ, అరుణఇరాని, మహమూద్,

రాయల్ లిబర్టీ హైదరాబాద్ కృష్ణ చార్‌కమాన్

ప్రకాష్-సంగీత్‌హాట్ కల్పన-కవాడిగూడ

రాయల్, కృష్ణ- మొదటివారం రోజూ 4 ఆటలు; లిబర్టీ, కల్పన ప్రకాశ్‌లో శుక్ర, శని, ఆదివారాలు

రోజూ 4 ఆటలు మ॥ 12-00, 3-15, 6-00 9-30

ఉ॥ 11-00 నుంచి 1-00 గంట వరకు సీట్లు రిజర్వేషన్ గలదు

సినోసం అకాడమీ అర్పించు అండ్ కల్పన హైదరాబాదీ సహయోగం

మే 14 తేదీ గురువారం రాత్రి 9-30 గం. లిబర్టీలో ధారావి ప్రీమియర్ షో

—తిరుపతి పిక్చర్స్ రిలీజ్

మే 15 శుక్రవారం మధ్యాహ్నం 12-15 గంటలకు విడుదల

సమయస్ఫూర్తి సందేశమిచ్చే అసమానగాథా చిత్రం

సుచిత్ర కళామందిర్స్

మా బాప్ మమత

(ఈస్మన్ కలర్)

MAA AUR MAMTA

అశోక్‌కుమార్, మాలిని జితేంద్ర, సంతోష్, కిషోర్, జాన్ మార్ మరియు నిరూపారాయ్.

దర్శకత్వం: అనిల్ సేన్ సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

నవరంగ్ పాత సిటీ సుధ మనోహర్ సికిందరాబాద్

శుక్ర, శని ఆదివారాలు రోజూ 4 ఆటలు 12-15 3-15, 6-30, 9-30

ముందుగా మీ సీటు బుక్ చేసుకోండి:

నవరంగ్, సుధలో

ఉదయం 11-00 నుంచి 1-00 గంట వరకు

—బి. మరిడేశ్వరరావు అండ్ కంపెనీ రిలీజ్

రేపే షోస్లు ప్రారంభం

వెంకటేశ: ఉ: 10-00నుంచి 1-00 గం: సా: 4-00నుంచి 7-00 గంటలు:

ప్యారడైజ్: ఆటల వేళల్లో

మే 16 తేదీ శనివారం ఉదయం ఆటతో విడుదల

కన్నవారిని వదలి నమ్మినవారిదగ్గరకి చేరాను.....

ఉషాశ్రీ ప్రొడక్షన్స్ వసంత మనుషులు

నిర్మాత: వి. చిన్నపరెడ్డి M.Sc.,

దర్శకత్వం: వి. సుబ్రహ్మణ్యం

నవయుగ

శోభనబాబు, గుమ్మడి, రాజబాబు, శారద, విజయలలిత, మీనాకుమారి

శని, ఆదివారాలు 4 ఆటలు

వెంకటేశ- ఎయిర్ కండిషన్డు హైదరాబాదు

ప్యారడైజ్- ఎయిర్ కూలు, సికిందరాబాదు

శ్రీ దుర్గాకళామందిర్-వరంగల్

అంబే పిక్చర్ప్యాలెస్-ఖమ్మం

శ్రీ ధాభూమి

టైగర్ XI జట్టుకు ఏడు వికెట్ల నష్టానికి 167 పరుగులు

భోపాల్, మే 12

కటారియా బి మెమోరియల్ ఆలిండియా ఇన్విటేషన్ క్రికెట్ పోటీల సందర్భంగా హైదరాబాద్ బ్లూస్, టైగర్ XI జట్టుల మధ్య నేడు జరిగిన రెండవ రోజు ఆటలో టైగర్ జట్టు ఏడు వికెట్ నష్టానికి 167 పరుగులు చేసారు

హైదరాబాద్ బ్లూస్ జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 328 పరుగులు చేసాగా నిన్న ఔట్ కాకుండా 11 పరుగులు చేసిన హైదరాబాద్ ఆటగాడు సులాన్ సలీమ్ మొత్తం 136 పరుగులు చేసి ఉదయం ఔట్ అయారు

టైగర్ జట్టులో సలీమ్ దురాని 44 పరుగులు చేసారు.

హాకీలీగ్ పోటీ

హైదరాబాద్, మే 12

"ఎ" డివిజన్ హాకీలీగ్ పోటీలలో దక్షిణ మధ్య రైల్వే జట్టు ఆర్డినెన్స్ కోల్డు జట్టును ఓడించింది

ఆర్డినెన్స్ కోలు జట్టు ఒక్క గోలు చేయగా రైల్వేజట్టు ఒక్క గోలుకూడా చేయలేదు

మరొక పోటీలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ జట్టు, రిపబ్లిక్ బాయ్స్ జట్టు చెరొక గోలుకొట్టారు.

మూడవ పోటీలో ఇ. ఎమ్. ఇ. కాలేజి జట్టు సికింద్రాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ను 5-0 స్కోర్లతో ఓడించింది.

బి. వి. గురుమూర్తి ఫుట్‌బాల్ పోటీ

హైదరాబాద్ మే 12

ఆర్. టి. సి. ఆర్. సి. సీనియర్ జట్టు బి వి గురుమూర్తి ఫుట్ బాల్ పోటీలలో లాలాగూడా వర్క్ షాప్ జట్టును 2-1 గోల్స్ తేడాతో ఓడించి సెమి ఫైనల్స్‌లో ప్రవేశించారు.

మాంట్రియల్‌లో ఒలింపిక్ క్రీడోత్సవాలు

ఆమ్‌స్టర్‌డామ్, మే 12 (రాయిటర్)

1976 వేసవిలో అంతర్జాతీయ ఒలింపిక్ క్రీడోత్సవాలు మాంట్రియల్ లో జరుగుతాయి

అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఈ నిర్ణయం తీసుకొన్నది.

70 సంవత్సరాలకు పదవీ పరిత్యాగం

నిజలింగప్ప ప్రకటన

బెంగుళూరు, మే 12 (పి.టి.ఐ.)

70 సంవత్సరాల తరువాతి తాను ఏ పదవీ నిర్వహించబోనని, రాష్ట్ర అసెంబ్లీకి కూడా తిరిగి రాదలుచుకోలేదని ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నిన్న పత్రికా విలేకరులతో అన్నారు.

శాసన సభా పార్టీకి నాయకత్వం వహించనున్నారా అనే ప్రశ్నకు సమాధానం చెప్పుతూ శ్రీ నిజలింగప్ప పై విధంగా అన్నారు.

1972 డిసెంబరు నెల నాటికి ఆయనకు 70 సంవత్సరాలు పూర్తి అవుతాయి.

ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి విరాళాలు

హైదరాబాద్, మే 12 (పి.టి.ఐ)

ప్రమోతి, శిశుసంక్షేమ కేంద్రాల నిర్మాణానికై వివిధ జిల్లా మిటలకు సంక్షేమ సంఘాలు ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధనారు 8 లక్షల 91 వేల విరాళాలను ఇచ్చారు.

ప్రభుత్వరంగ పరిశ్రమల ఉత్పాదకశక్తి

పూర్తిగా వినియోగించుకోవడం లేదని మంత్రి ఒప్పుకోలు

న్యూఢిల్లీ, మే 12 (పి టి ఐ)

ప్రభుత్వరంగ పరిశ్రమలలో వినియోగించుకోవడంలేదు ఉత్పాదక శక్తి చాలా అధికమని, చాలా రంగాలకు ఆ పరిశ్రమల అవసరాలు తీరిపోయాయి లోపాలతో కూడుకొని ఉంటున్నాయనివిన్న రాజ్యసభలో పారిశ్రామిక కాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దిన్ అలీ అహ్మద్ అంగీకరించారు

శ్రీ ఎ జి కులకర్ణి చేసిన ప్రశ్నకు సమాధానిస్తూ ఈలోపాలు రూపొందిన మొదటి కొద్దిరోజుల ప్రారంభదశలో తప్పడం అంచనాలను సవరించడం జరుగుతున్నదని అందువల్ల ఇట్టిలోపాలు లేకుండాచేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని శ్రీ అలీఅహ్మద్ తెలిపారు

తమమంత్రిత్వశాఖ ఆధీనంలోని కొన్ని పదిహేడుపరిశ్రమలలోకొన్ని అభివృద్ధిని పూరించుకోవడం వాస్తవమని మరికొన్ని ఇంకా ఉత్పత్తిని అందకొనవలసి ఉన్నదని. ఉత్పత్తిని కొనసాగిస్తున్న కొన్ని సంస్థలు గతిమూడు సంవత్సరాలనుండి అభివృద్ధిని సాగిస్తున్నాయని ఈపరిశ్రమల ఉత్పాదక శక్తిని ఏ మేరకు వినియోగించుకుంటున్నదో తెలిపేవివరాలను తెలుపుతారులో పార్లమెంటుకు అందచేస్తారని ఆయన సమాధానంచారు.

నగర ప్రాథమిక ఉపాధ్యాయుల సమావేశం

హైదరాబాద్ మే 12

ప్రాథమిక ఉపాధ్యాయుల వేతనాలను ప్రభుత్వం సవరించిన దృష్ట్యా ఏప్రిల్ పరిసిళుల గురించి చర్చించేందుకు రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం రెండు కేంద్రాల పాఠశాలలలో ప్రాథమిక ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసినట్లు సంఘం నగర శాఖ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలియజేసారు.

చెన్నూరు గ్రామంలో నిషేధాజ్ఞల అమలు

కడప, మే 12 (పి.టి.ఐ)

త్వరలో జరుగనున్న పంచాయతీ ఎన్నికలను, ఈనెల 20వ తేదీ నుండి జరిగే ఎల్లమ్మ జాతర దృష్టిలో ఉంచుకొని కడపజిల్లా చెన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో జిల్లాపోలీసు సూపరింటెండెంటు నిషేధాజ్ఞలను విధించారు ఈనెల 25వ తేదీవరకు ఇవి అమలులో ఉంటాయి.

కేసుగెలిచినందుకు గిరికి లక్ష్మణ్ అభినందన

హైదరాబాద్ మే 12 (యు ఎన్ ఐ.)

రాష్ట్రపతి ఎన్నిక సక్రమమైనదేనని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంపై తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కొండాలక్ష్మణ్ హర్షాన్ని ప్రకటిస్తూ, చరిత్రాత్మకమైన ఈ కేసులో శ్రీ గిరి విజయం తెలంగాణాకు సమస్యకేంద్రం రాజకీయ పరిష్కారాన్ని కనుగొంటుందనే ఆశను చిగురింపజేస్తున్నదని అన్నారు

రాష్ట్రపతి ఎన్నికలో ఎలాంటి పరితి లు లేకుండా తెలంగాణా శాసన సభ్యులు శ్రీ గిరికి మద్దతు ఇచ్చారనీ, సుప్రీంకోర్టు తీర్పు పట్ల తెలంగాణా ప్రజలు హర్షాన్ని ప్రకటించడం సహజమని ఆయన రాష్ట్రపతికి పంపిన అభినందన టెలిగ్రామ్‌లో తెలియజేసారు.

తెలంగాణా సమస్యకు కేంద్రం రాజకీయ పరిష్కారమార్గం చూపేలా శ్రీ గిరి చూస్తారనే ఆశాభావాన్ని కూడా ఆయన వ్యక్తంచేశారు.

లారీ ప్రమాదంలో ఇద్దరి మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 12

కరీంనగర్ జిల్లా పిరిపిల్ల కామారెడ్డి రోడ్డుపై నిన్న కలపను తీసుకొనివస్తున్న లారీ ప్రమాదానికి గురి కాగా ఇద్దరు మరణించారు.

లారీ వెళ్ళి ఒక బాటసారికి గుద్దుకోగా ఆయన వెంటనే అసువులు బాసాడు. లారీలోకలపపై కూర్చొని ఉన్న ఒక కార్మికుడు క్రిందపడి మరణించాడు. మరొకరు ఇద్దరికి గాయాలు అగిలినవి.

బొగ్గు రవాణాకు అంతరాయం

హైదరాబాద్, మే 12 (పి.టి.ఐ)

దక్షిణ రైల్వేలో రైలింజన్ డ్రైవరు సైన్నిన పమ్మె కారణంగా, సింగరేణి గనుల నుండి బొగ్గు రవాణాకు అంతరాయం ఏర్పడినదని సింగరేణి కంపెనీ ప్రతినిధి నేడిక్కడ చెప్పారు.

కల్యాణ్ సమీపంలోని మన్‌కర్ గ్రామం దగ్ధం

మహారాష్ట్రలో అల్లరు మరికొన్ని ప్రాంతాలకు వ్యాప్తి

బొంబాయి, మే 12 (పి.టి.ఐ)

సోమవారం లో మరికొన్నిచోటలు గురియైన వీధిపోరాటాలలో నిన్న ఉద్రిక్తత పెరిగినది బృహదీహనాలు. దోపిడీలు జరుపడంతో పోలీసులు కాల్పులు జరిపవలసి వచ్చినది.

ఈ కాల్పులలో ఎవరెవరు గాయపడ్డారోమో తెలియలేదు.

వీధిపోరాటాలలో రెండు బృహత్తరమైన సంఘటనలు మినహా మొత్తం మీద పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నది. జాల్‌గావ్ మహాన్ ప్రాంతాలలో పూర్తి ప్రశాంతత నెలకొన్నది.

కొన్నిచోటలలో మృతులసంఖ్య పెరిగినది. గాయాలు తగిలి ఆసుపత్రిలో చేర్చించినవారలో నిన్న మరి ఐదుగురు మరణించారు.

థాణా జిల్లాలో నివసించే, భావ్‌గావ్, వాడ సెవాన్, దీపావలి విగ్రహమండ్ గ్రామాలలోకూడా అల్లరు చెలరేగాయని సకాలంలో పోలీసులు రంగప్రవేశంచేసి పరిస్థితి అదుపులోకి తీసుకువచ్చారు

మంకల్ గామం దగ్ధం

కల్యాణ్‌కు సమీపంలోని మన్‌కర్ గ్రామాన్ని దుండగులు పూర్తిగా దగ్ధం చేసారు గ్రామంలోని నివ్యాంగులు కూడా తగులబడి పోయినది

అల్లర్లు చెలరేగి సంఘటనలు తీవ్రతతో పలుచోటుబాలు ఇంకా కొనసాగుతుండే గ్రామాన్ని విడిచి వెళ్ళిపోయాయి

నేతివాలి గ్రామంలో 12 ఇళ్ళను కూడా తగులబెట్టారు.

వీధులలో లైంగిక క్రియలకు సీడన్ ప్రభుత్వ అనుమతి

స్టాక్‌హోం, మే 12 (ఎ పి)

ప్రపంచంలో మితి శాలవాన్నా అతిఉదారమైన సెక్సు శాసనాలకు స్వీడన్ లో ప్రభుత్వం సవరణలు చేయడంతో వీధులలో లైంగిక ప్రక్రియకు అనుమతించే శాసనాన్ని చేయదలుస్తున్నది ఆదేశంలోని మితవాద ఎం.పి.లు ఈ ప్రయత్నాన్ని అడ్డుకొంటే తప్ప ఈ శాసనం స్వీడిష్ పార్లమెంట్ ఆమోదాన్ని పొందవచ్చు

స్వీడిష్ ప్రభుత్వం ప్రస్తుతంఉన్న సెక్సు శాసనాలలో తీసకొని గాదలు స్వల్పమార్పులను అనుసరించి దంపతులు బీచ్‌లలోగాని, పార్కులలో గాని, నిదులలోగాని లైంగిక ప్రక్రియను జరుపవచ్చు. ఐతే ఈ ప్రక్రియ దారిపోయే వారికి వీక్షకులకు అభ్యంతరకరంగా ఉండరాదు

విద్యుదాఘాతంవల తీవ్రంగా గాయపడిన విద్యుత్‌శాఖ ఉద్యోగి

సిద్దిపేట, మే 12

ఇసాంపూర్ సబ్ డివిజన్ లో పని చేస్తున్న విద్యుచ్ఛక్తిశాఖ ఉద్యోగి ఖాజా మొయినుద్దీన్ తిమ్మాపూర్ పద హైటెన్షన్ విద్యుచ్ఛక్తి తీగలపై పని చేస్తూ విద్యుదాఘాతంవల్ల తీవ్రంగా గాయపడారు. అయన పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు తెలుస్తున్నది

మండిలో పోలీస్ లాఠీచార్జి

దాదాపు 50 మందికి గాయాలు

మండి (హిమాచల్ ప్రదేశ్) మే 12 (పి.టి.ఐ)

పోలీసుల నిషేధాజ్ఞలను ఉల్లంఘించి ఎస్ బి ఓల కోర్కెలను ఏమనూ మొన్న సాయంత్రం తీసిన ఊరేగింపును పోలీసులు భద్రతాయుధాలను ప్రయోగించి, లాఠిచార్జిచేసి చెదరిగొట్టారు, పోలీసులు లాఠీలను ప్రయోగించడంవల్ల దాదాపు 50 మందికి గాయాలు తగిలినవి. గాయపడినవారలో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది

ఊరేగింపునుండి వచ్చి పడిన రాళ్ళవల్ల కొందరు పోలీస్ అధికారులు కూడా గాయపడినారు.

పంతంగి గ్రామం వద గురుతెలియని శవం

చౌటుప్పల్ మే 12

నల్గొండజిల్లా రామన్నపేట తాలూకా పంతంగి గ్రామంద ఒక కొండప్రక్కన దాదాపు 25 నుండి 30 వర్షాల వయస్సుగల పురుషశవం కనపడ్డంది. శరీరాన్ని అయిలుతో దగ్ధం చేసినట్లు కనబడుతుంది. యమకుల గుర్తు మాత్రమే మిగిలివున్నది

భువనగిరి పోలీసు డివ్యూటీ సూపరింటెండెంటు కె. గుప్తారావుఆధ్వర్యాన దర్యాప్తు సాగుతున్నది



మీకు తట్టని యెడల జి. ఇ. బల్బులో పల చూడండి!



కాయిల్ కాయిల్ బల్బులో పలచూడండి. రోజుకు తీగలు వెంట్రుక కన్నా చాలా సన్నగా కనిపించును. కాని ఇది నిజమే కాదు, అసలు విషయమేమనగా, ఇది మీ తలవెంట్రుక కన్నా సుమారుగా — అది 0.010 మిలిమీటర్ మాత్రమే కలదని కనిపించి. కాయిల్ కాయిల్ నెమ్మదిగానే 640-08 మిలిమీటర్ల పొడవు సాగును, అది పరిమాణంలో 1% పదార్థమును, బల్బునందు చేయిరాయడం (టంగ్‌స్టన్) 25% తగ్గి పోవును. అందువలన సాధారణపద్ధతిలో చేయబడినవి, మీకు కొంతకాలమ్ము వరకూ దొరకవు, దొరకాలన్నా మన్నును.

అందువలన మీకు ఇంకొక జతబల్బులు కొన పోవునప్పుడు-జి.ఇ.వారి బల్బులుకొనండి.

GENERAL ELECTRIC

ప్రపంచప్రసిద్ధులైన వారి ఎలక్ట్రికల్ పరికరాలు తయారుచేసేవారు

మెట్రోపాలిటన్ కెమికల్స్ అండ్ ఇంజిన్ ఎలక్ట్రిక్ కంపెనీ, చూడండి. ఇండియన్ జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కలకత్తా

టెండరు

టెండర్ పిలవబడినది చేసిన తేదీనుండి 31-3-71 వరకు ఈక్రింద పేర్కొన్న వస్తుగాదముల నిమిత్తం టెండరు వేయబడిన టెండరు ఈ ఆఫీసువారి ప్రకారంగా ఉండును

వస్తుగాదం పేరు	కాంట్రాక్టు పరిమాణము	అంచనా వ్యయం	ఎర్నెస్ట్ మనీ డిపాజిట్	కంట్రాక్టు పీరియడ్	టెండరు స్వీకరించుటకు ఆఖరు తేదీ	టెండరు తెరుచుటకు
1 బొలారంగ్రాంకంచ (ఎండుగడ్డి)	క్వింటాల్ 500	రు. 6,500	రు 500	1.6.70 నుంచి 31.3.70 వరకు	29.5.70 మధ్యాహ్నం 5 గంటలు	29.5.70 తేదీ మధ్యాహ్నం 5.30
2. పొడిసాల	50	600	,,	,,	,,	,,
3 బొలారం కర్ట్రిగేస్ నవెంబర్ 70 నుంచి డిసెంబర్ 70	300	2,500	300	,,	,,	,,

10.5.70 నుంచి 20.5.70 వరకు (రెండు రోజులు కలుపుకొని) అవసరమైన అన్నిరోజులలోనూ రు. 5.15 చెల్లించి టెండరు ఫారాలను లైవ్‌స్టాక్ ఆఫీసర్ సెంట్రలైజ్డ్ సీడెన్ సెలెక్షన్ సెంటర్, హైదరాబాద్, వారినుంచి పొందవచ్చును. టెండరు ఫారాలు బదిలీ చేయబడవు.

మీకు ఏవరాలు ఈఆఫీసు వారి కాంట్రాక్టు ఆఫీసుకు టెండరింగ్ కమిటీ ఆంగీకరించదు.

ఎటి కారణములు చూపెట్టకుండానే ఏ ఒక్క టెండరునుకాని అన్ని టెండర్లనుకాని తిరస్కరించు హక్కు టెండరింగ్ కమిటికి కలదు.

లైవ్‌స్టాక్ ఆఫీసర్

సెంట్రలైజ్డ్ సీడెన్ సెలెక్షన్ సెంటర్,

సీతారాంపేట, హైదరాబాద్

పని అయిపోయింది ఎంబెసీ వెలిగింది

ఎంబెసీ యొక్క సౌమ్యమైన రుచి, కమ్మని వాసన మీకు హాయిని ఇస్తుంది



పని ముగిసిన తరువాత, బలాసాగా ఉన్నప్పుడు, ఎప్పుడైనా సరే. ఎంబెసీ మీ హాయిని పది రెట్లు హెచ్చిస్తుంది. ఎంబెసీయొక్క హృద్యమైన రుచి మిత్రులను సంతుష్టిపరుస్తుంది. పరిపక్వమైన వెర్జినియా పొగాకులను ఏర్చి కూర్చిన శ్రేష్ఠమైన మిశ్రణములోనే దానికి అనన్య రుచి వచ్చింది. ఆ రుచి మీకు హాయిని ఇచ్చి, జాలాపరుస్తుంది.

జ్ఞాపకముంచండి, ఎంబెసీ వెలిగించండి, పరమానందము పొందండి!

E.977B

కనబడుటలేదు



గడ్డం వెంకట శేషగిరిరావు 27-2-70 నుండి కనబడుటలేదు హైదరాబాదు అగ్రికల్చర్ డిపార్టు మెంటులో అసిస్టెంటు లారీ మెకానిక్ ఉద్యోగము వయస్సు 38 పంటలు ఎత్తు సుమారు 5'-6" ఎడమ చెవిమీద పుట్టుమచ్చ వుండును అప్పుడప్పుడు మూర్ఛలు వచ్చుచూ మతి స్థిమితముగా వుండుట లేదు ఇతని ఆచూకీ తెలిసి తీసికొని వచ్చినవారికి ఖర్చులు యిచ్చి తగిన బహుమతి ఇవ్వబడును.

వాయనా. నీ కోసము అందరమూ దిగులుతో ఉన్నాము నీవు రాని యెడల నేను బతుకలేను కాబటి ఇది చూచిన వెంటనే నీవు ఎక్కడవున్నా ఈ కింది అడ్రసుకు వెంటనే రావలెను.

ఇట్లు నీతల్లి

గడ్డం కామేశ్వరమ్మ

C/o జి వి యల్. సత్యవతి

ఇంటినెంబరు 3-6-593

హిమాయత్‌నగర్ హైదరాబాదు (ఎ పి)

(ఆర్. 37540)

ప్రభాత్ సర్కస్

ఆసియాలో ప్రముఖ ప్రదర్శనం

ఫోన్: 46000

400 కళాకారులు, 16 ఏనుగులు 20 సింహాలు పెద్దపులులు, హిప్పో మరియు 100 ఇతర జంతువులు గలవు

గోషామహల్

హైదరాబాద్

ఈ గుడారంలో ఒకే పర్యాయం 10,000మంది ప్రేక్షకులకు సౌకర్యంగలదు

నేడు 2 ఆటలు 6-30, 10-30

వర్కస్ ప్రపంచంలో ప్రథమం

ఏనుగు సైకిల్ త్రొక్కుట, 16 సంవత్సరాల బాలిక చే జీప్ జంప్ ఒకేకాలు పైన ఏనుగు బ్యాలెన్సు ఆసియా ఇతర కొత్త ప్రదర్శనలు గలవు

(IZRA)

పెండ్లికన్న ముందు



పెండ్లి తరువాతనైనా మీకెట్టి కారణము వల్లనైనా స్త్రీ పురుష సంబంధములైనా గుప్త రోగములు వచ్చినయెడల 45 సంవత్సరముల అనుభవమును పరిశోధనమును పొందిన డాక్టర్ చౌహాన్ Govt. Regd.) గారిని సంప్రదించిన కొత్త యౌవనమును పుష్టిని పొందగలరు మీ కెట్టి సంకోచము అవసరము లేదు, ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో కూడా చికిత్స జరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును సంప్రదించు వేళలు ఉదయం 9-00 నుండిరాత్రి 9-00

కుల్దీప్ మెడికల్ హాల్ (స్థాపితం, 1947)

మొఘలం జాహిరోడ్ మోజంజాహి మార్కెట్‌వద్ద

హైదరాబాద్. ఫోన్: 52237

KHAN & SONS

Printed by K. R. Pattabhiram B A. for the Proprietors of the Deccan Chronicle Press 36, Sarojini Devi Road Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E., Editor: Gora Sastry

ఎస్. బి. గిరి కుమారుని అరెస్టు

సికింద్రాబాద్, మే 12

ప్రముఖ కార్మిక నాయకుడు రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్ బి. గిరి పదహారు సంవత్సరాల కుమారుడు శ్రీ ఎస్. జి చితిబాబుని నేడు పోలీసులు అరెస్టు చేసారు.

డార్జిలింగ్ మెయిల్ కు కొదిలో ప్రమాదం తప్పిన సితి

కిషన్‌గంజ్, బీహార్, మే 12 (పి.టి.ఐ)

సానిఘారా లెవెల్ క్రాసింగ్ వద్ద సిలిగురికి పైపు వెడుతున్న లారీని డార్జిలింగ్ మెయిల్ ఢీకొనగా ఏడుగురు వ్యక్తులు గాయపడారు. ఒకని పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నది.

లోటు మూసివేస్తుండగా యీ లారీ లెవెల్ క్రాసింగ్ లో ప్రవేశించినదని దానివల్ల యీ ప్రమాదం జరిగినదని రైల్వే అధికారులు చెప్పారు

గార్డు లముక్కలుగా విరిగిపోయిన లారీ దూరంగా వెళ్ళిపడినది డార్జిలింగ్ మెయిల్ పట్టాలు తప్పవలసిన దుస్సంఘటన రెప్పపాటులో తప్పిపోయినది.

న్యూఆల్పాయ్ నుండి ఈశాఖ్య రైల్వే అధికారులు ఇక్కడకు వచ్చి దర్యాప్తు జరుపుతున్నారు.

బీహార్ పి.ఎస్.పి. నుండి పదిమంది సస్పెన్షన్

పాట్నా, మే 12 (యు.ఎన్.ఐ)

క్రమశిక్షణా రాహిత్యం, పోటీ సంస్థను నడుపుతున్నారనే కారణాలపై బీహార్ విధాన సభలోని పి.ఎస్.పి. నాయకుడు నూరజే నారాయణసింగ్ సు మరొక తొమ్మిదిమందిని పార్టీ ప్రాథమిక సభ్యత్వంనుండి బీహార్ ప్రజా సోషలిస్టు పార్టీ కార్యవర్గం సస్పెండ్ చేసింది.

వీరిని వెంటనే పార్టీసభ్యత్వం నుండి తొలగించివేయమని కార్యవర్గ పార్టీ జాతీయ కమిటీని కోరింది.

ఈ పదిమంది తొలగింపు నిర్ణయాన్ని కార్యవర్గం ఏకగ్రీవంగా తీసుకున్నదని బీహార్ పి ఎస్.పి. అధ్యక్షులు కాముర్ రాకుపతిసింగ్ తెలిపారు. శ్రీ నూరజే నారాయణసింగ్ ను సస్పెండ్ చేసినందువల్ల ఆయన బీహార్ విధాన సభలో పి.ఎస్.పి. నాయకునిగా వ్యవహరించజాలరని ఆయన అన్నారు పార్టీ కార్యవర్గంలోని 21 మందిలో 17 మంది ఈ సమావేశానికి హాజరయినారు.

పత్రికా స్వాతంత్ర్య పరిరక్షణకు సూచనలు

శ్రీనగర్, మే 12 (పి.టి ఐ.)

పత్రికా స్వాతంత్ర్యంపై ప్రభుత్వం ప్రత్యక్షంగా పరోక్షంగా దాడి జరిపకుండా రక్షణలు కల్పించాలని గతనాలు రోజులుగా "పత్రికా స్వాతంత్ర్యం"పై ఇక్కడ జరుగుతున్న గోష్ఠిలో వక్తలు సూచించారు

ఈ గోష్ఠి నిన్నటితో ముగిసింది

అదే విధంగా పత్రిక సంపాదకీయ విధానంలో యాజమాన్యం జోక్యం పరోక్షంగా గానీ, ప్రత్యక్షంగా గానీ ఉండరాదని గోష్ఠిలో సూచించారు.

ఈ గోష్ఠిలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకుడు శ్రీ ఫ్రాంక్ మొరెస్ ఇలస్ట్రేటెడ్ వీక్లీ సంపాదకుడు శ్రీ కుష్వంతసింగ్, ఐ.పి ఐ డైరెక్టర్ శ్రీ అంచల్ సర్కార్ ప్రభృతులు పాల్గొన్నారు.